


ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 29-1-2026 | పేజీలు: 16


# మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా విశ్రాంతి గది

- జిల్లా లో మహిళల భద్రతకు, రక్షణకు మొదటి ప్రాధాన్యత
- తలమడుగు పోలీస్ స్టేషన్ పరిశీలన
- రిబ్బన్ కట్ చేసి నూతన గదిని ప్రారంభించిన మహిళా ఎస్ఐ
- రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



12లో

# భరి తెగిస్తున్న ఇసుక వ్యాపా రులు

- ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో అక్రమ దందా
- నేరుగా తహసిల్దార్ సంతకం ఫోర్జరీ
- టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఈ తతంగం
- నిద్రావస్థలో అటవీ అధికారు లు
- అప్రమత్తమైన పోలీసులు
- సిరికొండ లో రెండు ట్రాక్టర్లు సీజ్
- ఇద్దరు ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు

13లో





# మున్సిపల్ ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28, (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో మీడియా కీలక పాత్ర పోషి స్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఎన్నికలకు సం బంధించిన అధికారిక సమా చారాన్ని వేగంగా, పారదర్శకం గా మీడియాకు అందించేందు కు జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం కలెక్ట రే ట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడి యా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారికంగా ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతం గా, పారదర్శకంగా జరిగేలా మీ డియా సెంటర్ కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. అ భ్యర్థుల వివరాలు, నామినేష న్లు, పోలింగ్ సరళి, ఓట్ల లెక్కిం పు తదితర ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని అధికారిక సమాచారం ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందజేస్తామని తెలిపారు. డీపీఆర్ఓ విష్ణువర్ధ న్ మీడియా సెంటర్ నిర్వహణ కు సంబంధించి చేపట్టిన ఏర్పా ట్లను అధికారులకు వివరించా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వ ర్,సాధారణ ఎన్నికల పరిశీల కులు డి. హనుమంత్ నాయ క్, వ్యయ పరిశీలకురాలు ఎల్. విజయ, మీడియా ప్రతినిధు లు, అధికారులు, సిబ్బంది పా ల్గొన్నారు.



# డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాల రహిత జిల్లా మార్చాలి



వాంకిడి,జనవరి 28 (ప్రజాజ్యోతి ): యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి కూసన్న రాజన్న అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఆసిఫాబాద్ ప్రజా సంఘాల కార్యాలయంలోఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతదే కీలక పాత్ర అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని విలువైన భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లాలో యువజన సమస్యలతోపాటు ఉద్యోగం ఉపాధి రోడ్లు రహదారులు త్రాగునీటి సమస్యలు విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూ సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్తూ కీలక పాత్ర పోషిస్తూ ప్రతి సమస్య పరిష్కారమయ్యేటట్టు చూస్తుందని అన్నారు జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం యువత డిక్లరేషన్ హామీలు పూర్తిగా మర్చిపోయిందని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు కొమరం భీం జిల్లా వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు పెద్ద పెద్ద నగరాలకు ఉపాధి నిమిత్తం వెళుతున్నారు అన్నారు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీ చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ పాల్గొన్నారు.

# బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ ఫండ్ లో ప్రభుత్వాల జోక్యం అవసరం

**ఆళవందార్ వేణు మాధవ్ ,ప్రధాన కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**



మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ): బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ ఫండ్ లో ప్రభుత్వాల జోక్యం అవసరం అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు .పెన్షన్ అనేది ఒక కార్మికుడు పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెల కుటుంబ పోషణ,వృద్ధాప్యంలో ఒకరిపై ఆధార పడకుండా జీవించడానికి పొందే సొమ్మన్నారు . ఉద్యోగ జీవితంలో సమాజానికి,సంస్థకు తోడ్పడిన తర్వాత పదవీ విరమణ చేసిన వ్యక్తులు వృద్ధాప్యంలో గౌరవంగా జీవించడానికి వీలు కల్పించడం దీని ఉద్దేశ్యమని, 1952లో సృష్టించబడిన ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ స్వతంత్ర భారతదేశంలోని మొదటి పెన్షన్ పథకం, పదవీ విరమణ చేసిన కార్మికులకు జీవనోపాధి భద్రత కల్పించడం దీని లక్ష్యం అని అన్నారు . ఇది ఫ్యాక్టరీ కార్మికులు మరియు రిజిస్టర్డ్ కంపెనీల ద్వారా ఉద్యోగం చేస్తున్న ఇతరులను కవర్ చేసిందని, 1972లో స్థాపించబడిన సివిల్ సర్వీస్ పెన్షన్ పథకం, దీనిని ఓల్డ్ పెన్షన్ పథకం పిలుస్తారని, ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులను కవర్ చేస్తుంది.ప్రైవేట్ కంపెనీల ఉద్యోగులు తమ జీతంలో 10 నుంచి 12 శాతం వరకు తమ ప్రావిడెంట్ ఫండ్కు నిర్ణీత వాటాను విరాళంగా ఇచ్చేవారన్నారు. వారిని నియమించిన కంపెనీ కూడా అంతే మొత్తాన్ని తమ వాటాగా చెల్లించిందని, బొగ్గు ఉద్యోగులైన కోల్ ఇండియా,సింగరేణి ఉద్యోగులకు కూడ పెన్షన్ పథకం అమలు పరుస్తున్నారని, బొగ్గు ఉద్యోగులకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ద్వారా పెన్షన్ చెల్లిస్తున్నారన్నారు .ఈ పెన్షన్ ఫండ్ నిర్వహణ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నారని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 అనే చట్టం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని, .ప్రతి నెల ఉద్యోగి వేతనం నుంచి 7 శాతం అంతే మొత్తం కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ కు జమ చేస్తున్నారన్నారు . కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ స్థిరత్వం కొరకు బొగ్గు యాజమాన్యాలు ప్రతి టన్ను బొగ్గు అమ్మకం పై 20 రూపాయలు పెన్షన్ ఫండ్ కు జమ చేసినను బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగక తల్లడిల్లుతున్నారని, ప్రైవేట్ కంపెనీ ఉద్యోగుల నుంచి సేకరించిన నిధి లో ఒక నిర్దిష్ట శాతాన్ని ఉద్యోగుల పెన్షన్ పథకంలో జమ చేశారని, దీని ద్వారా స్థిర వడ్డీ రేటు లభిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగుల ఓల్డ్ పెన్షన్ స్కీం విషయంలో ఎటువంటి నిధి సృష్టించబడలేదని, పెన్షన్లు ప్రభుత్వ బడ్జెట్ నుంచి చెల్లించబడ్డాయన్నారు. 2004లో జాతీయ పెన్షన్ స్కీం ఏర్పాటుతో ప్రైవేట్ కంపెనీలు పెన్షన్ నిధుల నిర్వహణను ప్రారంభించడానికి మార్గం సుగమం అయిందని, ప్రస్తుతం పెన్షన్ నిధుల నిర్వహణ ద్వారా లాభం పొందుతున్న కంపెనీలలో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ పెన్షన్ మేనేజ్మెంట్, టాటా పెన్షన్ మేనేజ్మెంట్, కోటక్ మహీంద్రా పెన్షన్ ఫండ్, ఎచ్ డి ఎఫ్ సి పెన్షన్ మేనేజ్మెంట్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ పెన్షన్ ఫండ్ మేనేజ్మెంట్ మరియు యాక్సిస్ పెన్షన్ ఫండ్ మేనేజ్మెంట్ ఉన్నాయన్నారు. పదవీ విరమణ తర్వాత జీవనోపాధికి భద్రత కల్పించడానికి బదులుగా కార్మికులపై మార్కెట్ నష్టాల భారాన్ని మోపే విధంగా ప్రైవేట్ ఆర్థిక సంస్థలకు ప్రయోజనాల కోసంపెన్షన్ వ్యవస్థను నిర్వహిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ,ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేసిన వారు ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం(ఇ పి ఎస్)-95 ద్వారా బొగ్గు ఉద్యోగులు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం(సిఎంపిఎస్)-98 ద్వారా నేటి ధరలకు అనుగుణంగా కరువు భత్యం(డి.ఎ) లేకుండా కనీస పెన్షన్ 1,000 తో జీవించడం అత్యంత బాధాకరం అన్నారు. రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు గత కొన్ని సంవత్సరాల నుంచి కనీస పెన్షన్ పెంచుతూ కరువు భత్యం తో కూడిన పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారని, పెన్షన్ ఫండ్ లలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు .



# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి

మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ): సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కులు అలాగే పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను మినిమమ్ వెజ్ బోర్డ్ చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఇటీవల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న క్రింది నాలుగు ప్రధాన సమస్యలను మంత్రివర్గానికి విజ్ఞప్తి చేశారు. పెర్క్స్పై విధిస్తున్న ఆదాయపు పన్ను (ఐ టి ) మాఫీ లేదా కార్మికులకు రీయింబర్స్మెంట్ కల్పించాలని, మెడికల్ బోర్డును పునరుద్ధరించి, 95 శాతం వరకు మెడికల్ ఇన్వాలిడేషన్ సదుపాయం కల్పించాలని , ఉద్యోగుల మారు పేర్ల మార్పులు (నేమ్ కరెక్షన్ / నేమ్ చేంజ్)కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్నారు . సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలన్నారు .ఈ అంశాల అమలుపై త్వరలోనే ప్రత్యేక కమిటీని నియమించి, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నాన్ని త్వరలోనే సాకారం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు బుధవారం తెలిపారు. సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న జనక్ ప్రసాద్ ను వారి నివాసంలో కలిసి సన్మానించారు . సింగరేణి కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు పెర్క శ్యామ్ , ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు లు పాల్గొన్నారు .

## చెన్నూర్ మున్సిపల్ ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు చేయకుండా టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందాం

మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ): త్వరలో జరగా బోయే మున్సిపల్ చెన్నూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపు రాజకీయాలు చేయకుండా టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందా మని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. .గ్రూపు రాజకీయాలు చేయకుండా ఎవరికి టికెట్ వచ్చిన కష్టపడి టికెట్ వచ్చిన అభ్యర్థులను గెలిపించుకుందామని, మన కాంగ్రెస్ నాయకులకు. కార్యకర్తలకు. అభిమానులకు నాదొక చిన్న విన్నపం అని, అందరం కలిసికట్టుగా పనిచేసే మన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందా మన్నారు . కష్టపడ్డ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా లభిస్తుందని, ఈ నా చిన్న విన్నపాన్ని పరిగణంలోకి తీసుకొని మన చెన్నూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ తరపున మన జండా ఎగరాలని విజ్ఞప్తి చేశారు .మన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడతారని ఆశిస్తున్నట్లు తెలిపారు .



# గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

ౕ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షా సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీ లలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని, గనుల మూసివేతకు ముందు, తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ సమావేశం లో మాట్లాడుతూ, జిల్లాలో మూసి



వేయబడిన గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని , జిల్లాలో మూసివేయబడిన గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్లను జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి. జగన్ మోహన్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం. సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాణించిన మంచిర్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు.

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 28 ప్రజా జ్యోతి :** విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో రాణించడం జిల్లాకు గర్వకారణం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల అసోసియేషన్(ఈ.ఎల్.టి.ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ చాటారు. జూనియర్ స్థాయి విభాగంలో భవిత, సీనియర్ స్థాయి విభాగంలో సంజన ప్రతిభ చాటగా



విద్యార్థులను వారితో పాటు గైడ్ టీచర్లుగా వ్యవహరించిన దైద సరిత, రమేష్, రజినిలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు రాణించడం మరింత మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ బుచ్చన్న విద్యార్థులను అభినందించారు.

# ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స నివారణ శిబిరం

**వాంకిడి,జనవరి 28(ప్రజాజ్యోతి ):** భాగంగా గోపాలమిత్ర ఏఐ సెంటర్ బాంబర గ్రామంలో ఫెర్టిలిటీ క్యాంపు అవగాహన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ శరణ్య మేడం వైద్య పరీక్షలు నిర్వహించి చుడి పరీక్షలు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేసినారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలకు నట్టల మందులు తాగించడం జరిగినది అలాగే మందులు పంపిణీ చేయడం జరిగినది. గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజి ఉప్ప సర్పంచ్ జాడి సంతోష్ పాల్గొని కార్యక్రమని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్య సిబంది రాజు, నరేష్, వినోద్ ఆసిఫాబాద్ జిల్లా



గోపాలమిత్ర సూపర్వైజర్ చిపెల్లి రమేష్ గోపాల మిత్రులు మెస్రం లాలాజీ ,డెటి రమేష్ బాబు, డోంగ్రే ప్రకాష్, చిపెల్లీ భాస్కర్ మరియు పశు రైతులు కోట బాలాజీ, అప్పల గోపాల్, రాజేష్, కిరణ్, శ్రీకాంత్, అంజన్న తదితరులు పాల్గొనడం జరిగినది.



# నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రారంభమైన ఎన్నికల నామినేషన్ సందర్భంగా కాగజ్నగర్ పురపాలక సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం ను,డీఏవి పబ్లిక్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రం ను జిల్లా ఎస్పీ నితిక పంత్ పరిశీలించారు. నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, ఇతరులను అనుమానించవద్దని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాగజ్నగర్ పరిధిలో ఏర్పాటుచేసిన బట్పల్లి ఎక్స్ రోడ్, అగ్రికల్చర్ వినయ్ గార్డెన్ దగ్గర చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి, అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ..చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,ఎన్నికల ప్రవర్తన నియమాల్ని ఉల్లంఘించే చర్యలను అరికట్టాలని, పలు విషయాలు సూచించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్,కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కాగజ్ నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

# నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు

**సిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రారంభమైన ఎన్నికల నామినేషన్ సందర్భంగా కాగజ్నగర్ పురపాలక సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం ను,డీఏవి పబ్లిక్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రం ను జిల్లా ఎస్పీ నితిక పంత్ పరిశీలించారు. నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, ఇతరులను అనుమానించవద్దని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాగజ్నగర్ పరిధిలో ఏర్పాటుచేసిన బట్పల్లి ఎక్స్ రోడ్, అగ్రికల్చర్ వినయ్ గార్డెన్ దగ్గర చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి, అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ..చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,ఎన్నికల ప్రవర్తన నియమాల్ని ఉల్లంఘించే చర్యలను అరికట్టాలని, పలు విషయాలు సూచించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్,కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కాగజ్ నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, తదితరులు ఉన్నారు.



# వనం నుండి జనంలోకి వనదేవత





- రటిపల్లిలో గద్దెనెక్కిన సారలమ్మ
- డప్పు చప్పుళ్లతో హోరెత్తిన తిర్యాణి
- భారీగా తరలివచ్చిన భక్తులు.. బందోబస్తులో పోలీసులు

**తిర్యాణి జనవరి 28( ప్రజా జ్యోతి ):** మండలంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల అరటిపల్లి స్టేజి వద్ద సమ్మక్క–సారలమ్మ జాతర ఉత్సవాలు బుధవారం కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. వనం నుండి సారలమ్మ తల్లి జనంలోకి విచ్చేసి గద్దెనెక్కిన ఘట్టం ఆధ్యాత్మిక కోలాహలాన్ని నింపింది. పూజారులు బొమ్మగోని సత్య గౌడ్, కరిగంటి బాపు ఆధ్వర్యంలో అమ్మవారి రూపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య అత్యంత వైభవంగా గద్దెపైకి తీసుకువచ్చారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జాతర ప్రజలందరికీ సుఖశాంతులను చేకూర్చాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తిర్యాణి ఎస్సై సెగ్గం వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని గద్దెపైకి తీసుకువచ్చే సమయంలో తోపులాట జరగకుండా ఎస్సై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో అరటిపల్లి పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, వెడ్మ శంకర్,బుద్దే విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, సర్పంచులు తుమ్రం మాన్కు, నైతం మంగు, ఉప సర్పంచ్ కొదురుపాక పవన్ జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజు, మాజీ సర్పంచ్ కోట్నాక గణపతి అంకతి వెంకటేశం ఎలుగతి వెంకటేశం ఆత్రం వెంకటరావు బొజ్జ రవి పులి కొమురయ్య పైకు, జాతర కమిటీ నిర్వాహకులు తదితర ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# పాలవాగు తీరాన కొలువుదీరిన సారాలమ్మ

**మందమర్రి టౌన్ జనవరి 28 ప్రజా జ్యోతి :** మందమర్రి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో పాలవాగు తీరాన ఏర్పాటు చేసిన సమ్మక్కసారలమ్మ జాతరలో భాగంగా బుధవారం సారాలమ్మ భక్తుల దర్శనార్థం ములుగు జిల్లా తాడ్వాయి మండలం నుండి వచ్చిన కోయ పూజారులతో సారాలమ్మను గద్దెపై కొలువుదీరారు. డప్పు సప్పుల మధ్య, పూజారుల మంత్రోచ్చారణలు, శివసత్తుల నృత్యాల నడుమ సారాలమ్మను గద్దెకు చేర్చడంతో జాతర ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో పాలవాగు తీరానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనంతో పాటు మొక్కులు చెల్లిస్తూ, బంగారం, చీరలు, కొబ్బరికాయలు సమర్పించారు. మహిళలు, యువతులు శివసత్తులుగా మారి అమ్మవారి మహిమను చాటుతూ నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. డప్పు వాయిద్యాల శబ్దాలతో జాతర ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, వైద్య శిబిరాలు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపట్టారు. సారాలమ్మ గద్దెకు చేరడంతో జాతర మరింత ఉత్సాహాన్ని సంతరించుకోగా, నేడు రాబోయే సమ్మక్క అమ్మవారి రాకకు భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మందమర్రి పాలవాగు తీరాన జరుగుతున్న ఈ మహాజాతర మందమర్రి ప్రాంతాన్ని భక్తి పరవశంతో నింపింది. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జిఎంతో పాటు అధికారులు కార్మిక సంఘాల నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# అటవీ భూమిలో అక్రమ గుడిసెలు తొలగింపు.

**జన్నారం,జనవరి28(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్ లోని జన్నారం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నెంబర్ 308 అటవీ శాఖ భూమిలో అక్రమంగా వేసుకున్న గుడిసెలను తొలగించినట్లు ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నెంబర్ 38 లో కొంతమంది అక్రమంగా గుడిసెలు వేసుకున్న విషయం తెలుసుకొని బుధవారం ఉదయం అక్కడికి వెళ్లి అక్రమంగా నిర్మించిన 16 గుడిసెలను తొలగించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని వారిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. గతంలో ఖాళీ చేయించిన టైగర్ రిజర్వురు ప్రాంతాన్ని ఎన్ క్రోచర్లు మళ్లీ అక్రమంగా ఆక్రమించుకున్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించామని తెలిపారు భవిష్యత్తులో మళ్లీ అక్రమంగా అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తే వన్యప్రాణి చట్టము మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదుపులోకి తీసుకున్న ముగ్గురిని కోర్టులో హాజరు పరుస్తామని, మరో 13 నిందితులపై అరెస్టు వారెంట్లు జారీ చేసినట్లు ఆయన తెలిపారు

# విద్యాభివృద్ధికి మరో అడుగు

**ఆరెగూడ పాఠశాల క్యాలెండర్ విడుదల**

**కాగజ్ నగర్ రూరల్: జనవరి28 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పెట్రోల్ పంప్ పాఠశాల సముదాయంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడకు సంబంధించిన పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ బట్టు మల్లేశం ఆధ్వర్యంలో, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి పాఠశాల క్యాలెండర్ విద్యా కార్యక్రమాల అమలుకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యత పెంపొందించడంలో క్యాలెండర్ ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్, జిల్లా పరిషత్ హై స్కూల్ పెట్రోల్ పంప్ ప్రధానోపాధ్యాయులు వెంకట రాజం, జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడ ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మినారాయణతో పాటు ఉపాధ్యాయులు, ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## మంచిర్యాల పట్టణం పవిత్ర గోదావరి నది తీరంలో మొదలైన సమ్మక్క, సారలమ్మ జాతర

### మొదటి రోజునే పోటెత్తిన భక్తులు

**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని పవిత్ర గోదావరి నది తీరంలో బుధవారం మొదటి రోజు సమ్మక్క సారలమ్మ జాతర వద్ద సందడి మొదలు అయింది . అమ్మవార్లు రాక ముందే ఉదయం నుంచే భక్తిశ్రద్ధలతో గద్దెల వద్ద దర్శనం తో జాతర ఘనంగా ప్రారంభమైంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుకకుండా మున్సిపాల్ అధికారులు , పోలీస అధికారుల సమన్వయము తో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. జిల్లా వైద్య సబ్బంది తో ఎన్సిసి ,ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్లు భక్తులకు సహకరితూ సేవలను అందిస్తున్నారు . మంచిర్యాల పట్టణం గోదావరి నది తీరాన ఏర్పాటు చేసిన సమ్మక్క, సారలమ్మ జాతరకు మంచిర్యాల పట్టణంలోని ప్రజలే కాకుండా, మహారాష్ట్ర నుంచి , ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కూడా భక్తులు ట్రాక్టర్లలో, ఇతర వాహనాల్లో తరలివచ్చి ఖాళీగా ఉన్న స్థలాల్లో గుడారాలు వేసుకొని మొదటిరోజు విచ్చేసిన సారలమ్మ ను దర్శించుకొని మనస్ఫూర్తిగా కోరికలను కోరుకున్నారు. తిరిగి వారు ఏర్పాటు చేస్తున్న బస దగ్గర ల వెళ్లి కోళ్లు కోసుకొని, వంట మార్పు చేసుకొని జాతర సంబరాలను జరుపుకొని తిరిగి ఇళ్లకు మరలారు.



మంచిర్యాల పట్టణము ఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి గోదావరి నది సమ్మక్క సాలమ్మ జాతర వరకు భక్తులు మొదటి రోజు నుంచే పోటెత్తారు. అలాగే జాతర సందర్భంగా బ్రిడ్జి దగ్గర నుంచి జాతర వరకు వివిధ రకాల వ్యాపారస్తులు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి తోపాటు ఎక్కువ శాతం కోళ్లను ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు . అలాగే రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన చిరు వ్యాపారస్తులు రకరకాల పిల్లలను పెద్దలను ఆకట్టుకున్న రకరకాల బొమ్మలను జాతరలో అమ్మడం ప్రారంభించారు. జాతర ప్రారంభమైన మొదటి రోజే వేలాదిమంది భక్తులు రావడంతో మిగతా మూడు రోజుల్లో జాతరకు భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నది. దాంతో సంబంధిత అధికార యంత్రంగము అప్రమత్తమయ్యారు. అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసు ఉన్నతాధికారులు కూడా ఎప్పటి వరకు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు

## ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందా!మట్టి తరలింపు,తవ్వకాల్లో అనుమతుల కొసమెరుపేనా

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** అధికారుల పర్యవేక్షణ లోపంతో మట్టి మాఫియా ట్రాక్టర్లతో పగలు తవ్వుతూ గుత్తేదారు సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు తీవ్ర మవుతున్నాయని స్థానికులు తెలిపారు. వాంకిడి మండలంలోని సరండి సమీపంలోని వాంకిడి-సరండి కొమురంభీం కెనాల్ ఇరువైపులా ఉన్న మట్టిని కొందరు జేసిబితో తవ్వకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అభియోగాల, అనుమానాల ధోరణిలో మట్టిని తరలిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.సరండి గ్రామ రహదారి మీదుగా మండల కేంద్రం నుంచి గ్రామాలకు అనుమతులు ఉన్నాయంటూ అనుమతుల కొసమెరుపు చెబుతూ ..కెనాల్ కాలువ ఇరువైపులా ఉన్న మట్టిని తరలిస్తూ సొమ్ము స్వాహా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రియల్ ఎస్టేట్ కోసం మట్టి తీసుకుంటున్నారని ఆరోపణలు వినపడుతున్నాయని స్థానికులు భావిస్తున్నారు.రోడ్లపై మట్టి పెళ్ళలు పడటంతో ప్రమాదాలు, రోడ్లు దెబ్బతినటం జరుగుతున్నాయని వాహనదారులు, ప్రజలు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కింది స్థాయి అధికారులు అవగాహన చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంచాలతో మార్గం సుగమం చేయడం వల్ల మాఫియా ధైర్యం చెందుతోందని బాహంగానే భావాలను బయటకు పాకుతున్నాయి. రెవెన్యూ, మైనింగ్, వ్యవసాయ శాఖల అనుమతులు లేకుండా కూడా వ్యాపారం సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి రాజకీయ అండ, అధికారుల సలహాలు సూచనలు కనిపిస్తున్నాయని గుసగుసలు బయటకు మెల్లదిగా వెలుగులోకి తేలాల్సి ఉంది. రోడ్ల నిర్మాణానికి తరలిస్తూ ట్రాక్టర్ లోడుకు ₹800-1500,4000,6000 వసూలు చేస్తున్నట్లు ఆరోపణల వినికిడి సమాచారం అధిక మవుతుంది. మోసపూరిత పరిధిజాతీయ రహదారులు, ఇరిగేషన్ పనులు అని చెప్పుకుని పరిమితి మించి మట్టి తరలింపు తవ్వకాలు రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని లేదా పూడిక తీత అని మెచ్చుకుని అధిక మట్టి కొల్లగొడుతున్నట్లు ఆరోపణలు మండలంలో వినపడుతున్నాయి. రక్షణ వ్యవస్థరాజకీయ నాయకుల అండతో పోలీసులు, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహారిస్తున్నారని ప్రశ్నకులు ఆరోపిస్తున్నారు.కొందరు స్థానికులు అడ్డుకుంటే బెదిరించి కేసులు పెడతామని బెదిరింపులు సైతం మార్గం సుగమం అవుతుంది. మట్టి



మాఫియా వ్యాపారంలో రోజువారీగా లక్షల రూపాయల లాభాలు సంపదనను చేస్తున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని ఇది మట్టి తరలింపు తవ్వకాల్లో వివరాలు తెలియాల్సి ఉంది.ఇది మాఫియా లాభంగా మారుతుందని పలు అనుమానాలకు తావిస్తోంది. చేసినవారికి 3 సంవత్సరాల వరకు జైలు, జరిమానా లేదా రెండూ విధించవచ్చు.ఇతర సంబంధిత సెక్షన్లు ఐపిసి 380 ఇల్లు,ఆస్తి నుంచి దోపిడీకి ఏడు సంవత్సరాలని చట్టం చెబుతోంది. మండలంలో ట్రాక్టర్లు రోజుకు మట్టి అమ్ముతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు అధికారుల అసప్తతిపై ఆరోపణలు చేస్తున్నారు. చట్టపరంగా అనుమతి లేకుండా చేయకూడదు, ఎందుకంటే ఇది భూగర్భ గనుల చట్టం వాల్టా చట్టం ప్రకారం నియంత్రణలో ఉంటుంది. అవసరమైన అనుమతులు ఈ అనుమతులు తప్పనిసరి తహసీల్దార్,రెవెన్యూ శాఖ దరఖాస్తు చేసి వే బిల్ పొందాలి. ఇందులో చెరువు,భూమి వివరాలు, తరలించే మొత్తం క్యూబిక్ మీటర్లు, గమ్యస్థానం పేర్కొనాలి.చెరువు మట్టి అయితే మార్కింగ్ చేసి, తూము లెవల్ పైన మాత్రమే అనుమతి ఇస్తారు. గనులు,భూగర్భ శాఖ డిఎంజి సీజరేజ్ ఫీజు చెల్లించి ఎన్ ఓసి పొందాలి.సొంత భూమిలో కూడా అవసరం.గ్రామపంచాయతీ తీర్మానం స్థానిక అవసరాలకు వ్యవసాయం, గృహ నిర్మాణం మాత్రమే,పరిమిత మొత్తానికి. నిబంధనలు ఉదయం 8 రోజు 5 గంటల మధ్య తరలణ మాత్రమే రాత్రి నిషేధం. పరిమిత మొత్తం అధికంగా అయితే జరిమానా, సీజ్ తహసీల్దార్లు అనుమతులు అమలు చెయ్యాలి ఇవన్నీ ఈ మట్టి తరలింపు,తవ్వకాల్లో నిబంధనలు చట్టప్రకారం జరుగుతున్నాయనేది వెలుగులోకి స్పష్టత రావాల్సి ఉందంటున్నారు ప్రశ్నదారులు.



## తన్నీరు సందీప్‌కు పీహెచ్‌డీ.

**మందమర్రి, జనవరి 28(ప్రజాజ్యోతి ):** మందమర్రి / హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో తన్నీరు సందీప్ పీహెచ్‌డీ పట్టా పొందారు. ప్రొఫెసర్ పి. వెంకటేశ్వర్ రావు మార్గదర్శకత్వంలో నానో ఫెరైట్స్‌పై పరిశోధన నిర్వహించారు. చిన్ననాటి నుంచే ఎదురైన కష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యను సాధించిన సందీప్, తన కుటుంబంలో పీహెచ్‌డీ పొందిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఈ విజయం పట్టుదల, నిరంతర కృషికి నిదర్శనంగా నిలిచింది. ఖఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## ఇరిగేషన్ భూములను అక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం



**జన్నారం,జనవరి28(ప్రజాజ్యోతి):** ఇరిగేషన్ భూములను అక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కడెం ప్రాజెక్టు ఈఈ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామ సమీపంలో కడెం కెనాల్ కు అనుకుని ఉన్న ఇరిగేషన్ భూమిలో ఒక వ్యక్తి దర్గను నిర్మించుకున్నారని, మరి కొందరు కెనాల్ పొడువున భూమిని అక్రమించుకుని పంటలను సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన అక్రమించుకున్న ఇరిగేషన్ భూములనుండి స్వచ్ఛంద వైదొలగాలని లేని యెడల సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆక్రమించుకున్న ఇరిగేషన్ భూములపై జిల్లా ఆర్డీవో మరియు తహసీల్దార్ కు ప్రత్యేక లేఖలు రాస్తానని అన్నారు. ఈ సమావేశంలో డీఈ వెంకటేశం,ఏఈ బీష్మా, జేఈ శ్రావణ్ ,వర్క్ ఇన్స్ పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ 3౯ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూదరి సునిత నామినేషన్

**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ లో బుధవారం 39 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూదరి సునిత నామినేషన్ నేషన్ వేశారు .మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు- సురేఖమ్మ ల ఆశీర్వాదంతో 39 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూదరి సునీత ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో 39వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వైద్య సరిత బలపరిచిన పూదరి సునిత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ చేశారు .ఈ సందర్భంగా పూదరి సునిత మాట్లాడుతూ, 39 వ డివిజన్ ప్రజలందరూ ఆశీర్వదించి అతి భారీ మెజార్టీ తో తనను గెలిపించాలని ప్రతి ఒక్కరిని పేరుపేరున వేడుకుంటున్నట్లు తెలిపారు .

# అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ


**తిర్యాణి, జనవరి 28( ప్రజా జ్యోతి):** మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్న అరటిపల్లి స్టేజి వద్ద అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు కనీస సౌకర్యాల కల్పనలో అనిల్ అన్న యువ సైన్యం ముందు నిలిచింది. జాతరకు పోటెత్తుతున్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని బుధవారం యువ సైన్యం ఫౌండర్ జువ్వాజీ అనిల్ గౌడ్ స్వయంగా ప్రారంభించారు. చిన్న అరటిపల్లి స్టేజి వద్ద కొలువుదీరిన వనదేవతల దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ రద్దీని మరియు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు మినరల్ వాటర్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా జువ్వాజీ అనిల్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ఈ జాతరకు వచ్చే భక్తులకు సేవ చేయడం మా బాధ్యత. అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడికి తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించాం అన్నారు. జాతర ముగిసే వరకు మా యువ సైన్యం వాలంటీర్లు ఇక్కడే ఉండి భక్తులకు సేవలందిస్తారన్నారు అనంతరం జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజు మాట్లాడుతూ జాతరలో భక్తుల



అవసరాలను గుర్తించి, సకాలంలో మినరల్ వాటర్ పంపిణీ చేపట్టిన జువ్వాజీ అనిల్ గౌడ్‌ను, యువ సైన్యం సభ్యులను నిర్వహణ కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, వెడ్మ శంకర్,బుద్దే విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, సర్పంచులు తుమ్రం మాన్కు, నైతం మంగు, ఉప సర్పంచ్ కొదురుపాక పవన్ మాజీ సర్పంచ్ కోట్నాక గణపతి అంకతి వెంకటేశం ఎలుగతి వెంకటేశం ఆత్రం వెంకటరావు బొజ్జ రవి పులి కొమురయ్య పైకు, జాతర కమిటీ నిర్వాహకులు తదితర ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి
- 12.ఫిబ్రవరి ,2026న జరిగే ఒక రోజు సమ్మె పై సింగరేణి సిఎండికి నోటీసు



**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టీబీజీకేఎస్) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు . ఈ మేరకు బుధవారం సింగరేని ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కు లేఖ రాసారు . అదేవిదంగా త్వరలో ఈ సమస్య పై జరుగనున్న దేశ వ్యాప్త సమ్మె పై పారిశ్రామిక వివాదాల చట్టం-1947లోని సెక్షన్ 22 (1) కింద సమ్మె నోటీసు ఇచ్చారు పారిశ్రామిక వివాదాల చట్టం-1947లోని సబ్-సెక్షన్ (1)లోని నిబంధనలకు అనుగు ణంగా, సింగరేణి సంస్థ లోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టీబీజీకేఎస్) యూనియన్ అయిన తాము , పలు డిమాండ్లపై సింగరేణి కార్మికులందరూ 12.ఫిబ్రవరి ,2026న జరిగే ఒక రోజు సమ్మెను ప్రకటిస్తున్నట్టు తెలియజేస్తున్నా మన్నారు. సింగరేణి సంస్థలో లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనతో ఇటీవల విడుదల చేసిన ఓ.బి అవుట్‌సోర్సింగ్, ఎం డి ఓ మరియు ఇతర టెండర్లపై సిబిఐ తో విచారణ జరిపించాలన్నారు. ప్రతి నెలా కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించాలని 2025 సంవత్సరం లోని జూలై అలాగే నవంబర్ నెలల్లో నిర్వహించిన సి.ఎం బి లను తిరిగి నిర్వహించాలని, ఈ సి.ఎం బి లలో ఉద్యోగానికి ఫిట్ గా ప్రకటించిన ఉద్యోగులు వారి అనారోగ్య పరిస్థితి వలన విధులు నిర్వహించలేకపోతున్నారని తెలిపారు. అలాగే గోదావరి లోయలో సింగరేణి నేరుగా వేలంలో పాల్గొనకుండా బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కే కేటాయించాలని, కంపెనీలో ప్రైవేటీకరణను ఆపాలన్నారు . ప్రతి ఉద్యోగికి కంపెనీ భూమిలో 250 చదరపు గజాల ఇంటి స్థలాలను కేటాయించాలని, ఎచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్ పరిమితిని 10 లక్షల నుంచి 30 లక్షలకు పెంచాలని, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం , ఇతర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి సంస్థకు కు రావలసిన సుమారు రూ. 51 వేల కోట్ల బకాయి మొత్తాన్ని తక్షణమే చెల్లించాలన్నారు . కారుణ్య ఉద్యోగ నియామకాలలో విజిలెన్స్ జోక్యాన్ని పరిమితం చేయాలని, . 01,జూలై 2016 నుంచి ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల గ్రాట్యుటీ మొత్తాన్ని 20 లక్షలుగా చెల్లించాలని, . ఉద్యోగుల పేర్లలోని తప్పులను సరిదిద్ది , మారుపేర్ల కేసులను పరిష్కరించాలన్నారు .సి ఐ ఎల్ అలాగే సింగరేణి సంస్థ లోని అధికారులకు చెల్లిస్తున్న విధంగా కార్మికుల కు కుడా అలవెన్సులపై ఆదాయపు పన్నును వాపసు చేయాలని, సిక్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్ సదుపాయాన్ని కల్పించాలని, కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్/ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనిష్ట వేతనం 26 వేలు చెల్లించాలని, విజిలెన్స్ దర్యాప్తుల సమయంలో వ్యక్తిగత మొబైల్ ని స్వాధీనం చేసుకోవడం, అందులో ఉండే వ్యక్తిగత సమాచారాన్ని లాక్కోవడం ద్వారా మానవహక్కుల ఉల్లంఘనవంటి వేధింపు లపై సిట్ తో దర్యాప్తు జరిపించాలని, 2022-23 అలాగే 2023-24 లకు సంబందిం చి అధికారులకు చెల్లించాల్సిన పి ఆర్ పి బకాయిలను తక్షణమే చెల్లించాలని టిబిజికేస్ఎస్ అధ్యక్షులు, మిరియాల రాజిరెడ్డి సింగరేణి సిఎండిని కోరారు.



# గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్న: సర్పంచ్ బాపూజీ

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్న సర్పంచ్ బాపూజీ వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సరండి, నార్లాపూర్ రహదారిపై అలుముకున్న గుంతలపై మొరం, రహదారిపై, ఇరువైపులా వాహనదారులకు ఇబ్బందిగా,ప్రమాదకరంగా అడ్డుగా ఉన్నటువంటి చెట్లను తొలగించినట్లు సర్పంచ్ మొహార్లే బాపూజీ తెలిపారు. ఈ సందర్భంగా బాపూజీ మాట్లాడుతూ.. నిత్యం గ్రామపంచాయతీ ప్రజలు ప్రయాణిస్తున్న సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని దృష్టికి తీసుకుని రావడంతో తక్షణమే ప్రజల మన్నితిని విన్న సర్పంచ్ జేసిబితో అడ్డుగా ప్రమాదకరంగా పెరిగిన చెట్లను తొలగించడం జరిగిందన్నారు. ఎన్నో నెలలుగా,సంవత్సరాలుగా రహదారిపై అనేక గుంతలమయంగా రహదారిపై గుంతలు అలుముకున్నాయని వాహనదారులు తెలపడంతో ఆ గుంతల్లో మొరం వేసి పూడ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యం నిమిత్తం ఈ అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ అన్నారు. త్వరలో రహదారి బాగుగు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమస్య ఉన్న ప్రశ్న దారులు మొలకెత్తాలని ఆకాంక్షించారు. సమస్యలు విన్నవించనప్పుడే అధికారులకు,తమకు తెలుస్తుందన్నారు. పలు అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కార్యచరణలు జరుగుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసమనే తనను గెలిపించిన ప్రజల కష్టనష్టాలను వినేందుకు, తీర్చేందుకు కృషి చేసేందుకే తాను ఉన్నానని ప్రజలకు బరోసాన్ని కల్పించారు. దీంతో సర్పంచ్ పట్ల గ్రామపంచాయతీ నార్లాపూర్, సరండి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మునుముందు మరింతగా అభివృద్ధి పనులకు సర్పంచ్ బాటలు వేయాలని అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నౌగంబస్తి వార్డు నం. 26కు చెందిన ఆడేటి శంకర్ మరియు ఓల్డ్ కాలనీ వార్డు నం.17కు చెందిన కాట్రగడ్డ లోకేష్ తన అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు భాజపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భాజపా అభ్యర్థులను గెలిపించి కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ పై కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్,మున్సిపల్ ఎన్నికల భాజపా కన్వీనర్ కొండ్ర మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పనుల పరిశీలన



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 28 ప్రజా జ్యోతి:** అప్పేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బుధవారం గ్రామ పంచాయతీ అధికారులు పరిశీలించారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పనులు ఏ దశలో కొనసాగుతున్నాయో, నిర్మాణం నాణ్యతతో జరుగుతున్నదా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో పూర్తిచేసుకునేలా అధికారులు మార్గదర్శకాలు ఇచ్చారు. నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించడంతో పాటు, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొనగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పరిశీలనకు సహకరించారు. గ్రామాభివృద్ధి పనులు ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతాయని అధికారులు పేర్కొన్నారు

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 28 ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ నితిక పంత్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2న అభ్యంతరాల పరిష్కారం, 3న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల ప్రచారానికి అవకాశం ఉంటుందని, 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి రెండు స్టాటిక్ టీమ్‌లు, ఒక ఫ్లయింగ్ సర్వైలెన్స్ టీమ్ చొప్పున బృందాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 8500844365 నంబర్‌ను 24 గంటలు అందుబాటులో ఉంచామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు



కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు.

### పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

జిల్లా ఎస్పీ నితిక పంత్‌పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. కలెక్టర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేశామని, జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నామని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30 యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ర్యాలీలు, సభల నిర్వహణకు 48 గంటల ముందే అనుమతులు తీసుకోవాలని, ఎన్నికల నియమావళిని ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### గాయపడిన వ్యక్తిని పరామర్శించిన:ఎమ్మెల్సీ

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ధోని రవి సోదరి కస్తూరి లక్ష్మి (45) మరియు ఆమె కుమార్తె కస్తూరి అక్షిత (21) జాతరకు వెళ్తుండగా ప్రయాణిస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడిందని తెలిపారు. ఈ ప్రమాదంలో తల్లి, కుమార్తె తీవ్రంగా గాయపడి సంఘటన స్థలంలోనే మృతి చెందారని తెలిపారు. ఈఘటనలో భర్త రమేష్ రెండు కాళ్ళు విరిగాయని, విషయం తెలిసి కాగజ్ నగర్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్ ను ఎమ్మెల్సీ దండే విఠల్ పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు. వైద్య ఖర్చుల



నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చర్చించారు.



# సమ్మక్క-సారక్కల దర్శనం: ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బూరుగుడ గ్రామంలోని సమ్మక్క-సారక్క అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇంటి నుండి డప్పు చప్పుళ్లతో, మంగళవాయిద్యాల మధ్య కోలాహలంగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే కుమార్తె అమ్మవార్లకు తన నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి భక్తి చాటుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, గుండి రవీందర్,ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి,మాజీ సర్పంచ్ బలరాం, పొన్నాల నారాయణ,ప్రేమ్, సురేష్,సుప్రజ, సంగీత,ఉమ,లలిత తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్



**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండలంలోని బెండరా సమీపంలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కనకయ్య ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు.

# గృహప్రవేశ పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి:** పిప్పేర్గొంది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జాదవ్ శ్యామ్‌రావునీలాబాయి దంపతుల నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాథోడ్ గులాబ్, వాంకిడి మండల యువ నాయకుడు విఠల్ నాయక్,వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, మార్కెట్ కమిటీ సభ్యుడు వైరగడే మారుతి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జాదవ్ రామరావు, గణేష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారికి రాజీనామా లేఖ సమర్పణ

**రిపబ్లిక్ డే వేడుకలకు ఆహ్వానం ఇవ్వకపోవడంపై ఆవేదన**

**ప్రోటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 28 ప్రజా జ్యోతి:** అధికారుల వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేత, ఆత్మ ఛైర్మన్ సత్య నారాయణ తన పదవికి రాజీనామా చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు తనకు ఆహ్వానం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందిస్తూ సత్య నారాయణ తన రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కె.హరిత, వ్యవసాయ అధికారి వెంకట్కు సమర్పించారు. ఆయన ప్రొటోకాల్ను పాటించని అధికారులు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సత్య నారాయణ ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం వ్యక్తిగత అవమానం మాత్రమే కాక, అధికారుల వైఖరి వల్ల రిపబ్లిక్ డే వేడుకల్లో అతని సాంఘీక గౌరవానికి అంతరాయం ఏర్పడినదని ఆయన తెలిపారు. ఈ రాజీనామా జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక రాజకీయ వర్గాలు, పార్టీ కార్యకర్తలు ఈ ఘటనపై వివిధ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రాజీనామా ప్రకటనతో జిల్లా రాజకీయ వాతావరణంలో పలు మినహాయింపులు, చర్చలు మొదలయ్యాయి. పబ్లిక్, మీడియా వర్గాల దృష్టిలో కూడా ఇది ప్రధాన అంశంగా మారింది.

# మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీ , మున్సిపాలిటీ కార్పొరేషన్ లో మొదలు ఎన్నికల నామినేషన్ల హడావుడి

- మున్సిపాలిటీ కార్పొరేషన్ లో దాఖలు అయిన నామేనేషన్ లు 20
- 4 మున్సిపాలిటీల లో దాఖలు అయిన నామేనేషన్ లు 15

**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన బుధవారం మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీ , మున్సిపాలిటీ కార్పొరేషన్ లో మొదలు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ స్వయంగా పరిసీలించారు. అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతూ, జిల్లాలోని మంచిర్యాల ,బెల్లంపల్లి, ఇతర మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని అక్కడి మున్సిపల్ కమిషనర్ ల తో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును తెలుసుకున్నారు .. ఈ మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీ , మున్సిపాలిటీ కార్పొరేషన్ లో మొదలు ఎన్నికల నామినేషన్ల హడావుడి బుధవారం నుంచి మొదలు అయింది . మున్సిపాలిటీ కార్పొరేషన్ లో 20 నామేనేషన్ లు దాఖలు కాగా , 4 మున్సిపాలిటీల లో దాఖలు అయిన 15 నామేనేషన్ లు దాఖలు అయ్యాయి . మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీ నుంచి మొదటిసారిగా 60 డివిజన్లతో కార్పొరేషన్ గా ఏర్పడిన మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ లో ఎన్నికల నామినేషన్ల హడావుడి బుధవారం నుంచి మొదలైంది. అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు బిజెపి, టిఆర్ఎస్, ఇతర స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో నామినేషన్ సంబంధిత ఎన్నికల సిబ్బంది స్వీకరిస్తున్నారు. కాగా నామినేషన్ దాఖలు చేసే మొదటి రోజైన బుధవారం జిల్లాలోని మున్సిపాలిటీలు, బెల్లంపల్లి, చెన్నూరు, కేతనపల్లి ,లక్సెట్టిపేట లలో దాఖలైన వివరాలు తోపాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో దాఖలైన నామినేషన్ వివరాలను అడిషనల్ కలెక్టర్, జిల్లా అదనపు ఎన్నికల అధికారి వివరాలను విడుదల చేశారు. వివరాల ప్రకారం..

**మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్లో**

మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటిరోజు నామినేషన్ వివరాలు.. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న 60 డివిజన్లకు 20 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో




బిజెపి పార్టీ నుంచి ఇద్దరు, సిపిఐ(ఎం ) నుంచి ఒక్కరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు, టిఆర్ఎస్ పార్టీ నుంచి పదిమంది, అలాగే ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ లో మొత్తం దాఖలు అయిన నామేనేషన్ లు 20.

**4 మున్సిపాలిటీల లో .......**

ఇక బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను పది మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, టిఆర్ఎస్ పార్టీ నుంచి ఐదుగురు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. ఇక చెన్నూరు మున్సిపాలిటీలోని 18 వార్డులకు గాను ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో నుంచి ఒక్కొక్కరుగా, ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. కేతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను ఇద్దరు అభ్యర్థులను నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా మరొకరుగా ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీ లోని 15 వార్డులలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. జిల్లా మొత్తం ఓవరాల్ గా మున్సిపల్ కార్పొరేషన్ నాలుగు మున్సిపాలిటీలో కలిపి 149 వార్డులకు గాను వివిధ రాజకీయ పార్టీల నుంచి స్వతంత్ర అభ్యర్థుల నుంచి మొత్తం 35 మంది అభ్యర్థులు దాఖలు చేసినట్టు జిల్లా ఎన్నికల అదనపు అధికారి వివరాలు తెలిపారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల హడావిడి



**మంచిర్యాల రూరల్ జనవరి28(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖల ప్రక్రియ జోరందుకుంది.వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇప్పటికే తమ నామినేషన్లను సమర్పించారు.ఇప్పటి వరకు లభించిన సమాచారం ప్రకారం బీజేపీ పార్టీ తరపున 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.సీపీఐ పార్టీ నుండి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైంది.అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుండి ఇప్పటివరకు 5 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు.ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరపున 10 నామినేషన్లు దాఖలవగా,ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా బరిలోకి దిగారు.అలాగే గుర్తింపు పొందిన ఇతర పార్టీ తరపున ఒకరు నామినేషన్ వేశారు. ఇప్పటివరకు దాఖలైన అన్ని నామినేషన్లను కలిపి దాదాపుగా 20 నామినేషన్లు నమోదయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ జి.చంద్రయ్య తెలిపారు.నామినేషన్ దాఖలకు ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో,ఈ రెండు రోజుల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టగా,ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య కూడా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతున్నాయి.నామినేషన్ గడువు ముగిసిన అనంతరం రాజకీయ సమీకరణలు మరింత స్పష్టమయ్యే అవకాశముంది.

## అప్పన్నహస్తం కోసం ఎదురుచూపు ఆదుకోవాలని...గోమాస్ వర్షిత 10వ తరగతి విద్యార్థిని....

**చింతలమానేపల్లి.:జనవరి 28,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** కొమరంభీమ్ ఆసిఫాబాద్, జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన,నిరుపేద కుటుంబానికి చెందిన గోమాస్ దేవాజి, భారతి వారి కుమార్తె వర్షిత పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో కస్తూరి బా విద్యాలయంలో 10వ తరగతి చదువుచున్నది, పాఠశాల లోఉదయం 11:30సమయంలో చదువుకొను అకస్మాత్తుగా,ఆకస్మికంగా పడిపోవడంతో ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ కు తరలించారు. వెంటనే వైద్యులు పరీక్షకించి, సిటీ స్కాన్ తీసి, రక్తం గడ్డ కట్టిందని తెలిపారు. వెంటనే వైద్యులు మెదడుకు సంబంధించిన ఆసుపత్రికి తరలించి శాస్త్ర చికిత్స చేయ వలిసి ఉందని సూచించారు. అక్కడనుండి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కు తరలించి పిడి యాట్రిక్ ఐసీయు నందు అడ్మిట్ చేశారు, వైద్యులు పరీక్షకించి సిటీ స్కానింగ్, సిటీ యాంజియోగ్రఫీ ఎమ్మ రై స్కానింగ్ తీసి, మెదడుకు సంబంధించిన శాస్త్ర చికిత్స అవసరమని, ఐదు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచామని తెలిపారు. చికిత్స కు సంబంధించి రోజు వారి ఖర్చుల నిమిత్తం 50వేలకు మించి వస్తుందని వైద్యులు తెలుపడంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున శాస్త్ర చికిత్స కు, ప్రభుత్వం, సహాయము చేయు దాతలు మీ తోచిన సహాయం మానవతా దృక్పథం తో మా కుమార్తెను ఆదుకోని కాపాడాలని, అప్పన్నహస్తంకోసం, ఈ క్రింది ఫోన్ నంబర్ కు 6281703205,, 6304398075,,సహాయం అందించాలని కోరుతూ, ఎదురుచూస్తున్నా వర్షిత,వారి కుటుంబికులు వేడుకొంటున్నారు.ఇట్టి విషయం పై కస్తూరి బా విద్యాలయం ఎస్ ఓ కవిత ను చరవాణి ద్వారా వివరణ కోరగా స్టడీ టైం లో ఒకేసారి కిందపడి పోయిందని వెంటనే కాగజ్ నగర్ ప్రజాకేర్ ఆసుపత్రికి తరలించమని అక్కడి నుండి మా హెడ్ ఆఫీస్కు సమాచారము ఇవ్వగా మెరుగైన చికిత్స అందించాలని,కోరగా,నిమ్స్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.మేము అందుబాటులో ఉండి విద్యార్థిని ఆదుకుంటామని భరోసా కల్పిస్తు, బాధ్యతగావ్యవహరిస్తామని అన్నారు.

# సిర్పూర్(టి)మండల పరిధి లోని విద్యా,వైద్యం,రోడ్ల పరిస్థి తులను ఎంపీడీవో సత్యనారాయణ తో కలిసి పర్యవేక్షించి తాహసిల్దార్ రహీం ఉద్దీన్ తో సమక్షించి, అన్ని సమస్యలను తెలుసుకున్న మిలిటరీ ఇంజ నీర్ సర్వీస్ మెస్ ఆఫీసర్స్



**జనవరి 28, సిర్పూర్(టి)నియో జకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్ర పరిధిలో మిల్ట్రీ ఇంజనీర్ సర్వీస్. మేస్ ఆఫీసర్ల బృందం ఎంపీడీఓ సత్యనారాయణ సర్పంచ్ ఒడ్డేటి ఉప సర్పంచ్ ప్రశాంత్,వార్డ్ మెం బర్ తో కలిసి జడ్పి.హెచ్. ఎస్ ఉన్నత పాఠశాల,గ్రామ పంచా యతీ,ఐకెపి, ఎంపీడీఓ,తహసి ల్దార్, ప్రభుత్వాసుపత్రి, లను సమీక్షంగా సందర్శించి పర్య వేక్షించారు.ఉన్నత పాఠశాలలో సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ.....విద్య పరంగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తున్నారని, కానీ పరిశుభ్రత లేదని, మరుగుదొడ్లు సరిగా లేవని, మరుగుదొడ్లకు ఉన్న తలుపులు కిటికీలు ధ్వంసం అవుతున్నాయని వారిని సంరక్షిం చాలని హెడ్మాస్టర్ సదాశివుడు ను కోరారు.ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను చూశారు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.విద్యుత్ శాఖ లైన్మెన్లతో స్ట్రీట్ దీపాలు, విద్యుత్ స్తంభాలు,వ్యవసాయ పరంగా అదేవిధంగా గృహాలకు వినియోగిస్తున్న విద్యుత్ పై ఆరా తీశారు. విద్యుత్ పరంగా సమస్య లు పరిష్కరించాలని కోరారు. ఐకేపీ ద్వారా లబ్ధి పొందుతున్న మహిళా సంఘాలను కలిసి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. మండల అభివృద్ధి కార్యాలయం సందర్శించి,జరుగుతున్న అభి వృద్ధి గురించి,ఆరతీసి స్వచ్ఛమైన సేవలు అందించి అభివృద్ధి చేసి మండలాన్ని నిరంతరం కృషి అభివృద్ధి పంతంలో నడిపించా లని ఎంపీడీఓ సత్యనారాయ ణను కోరారు. సర్పంచ్ నాగమణి ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వార్డ్ మెంబర్లు ముక్రం హుస్సేన్, అస్లాంబిన్ అబ్దుల్లా, బనర్కర్ సాయి,నాయకులు ఒడ్డేటి నానయ్య,అమీనుద్దీన్, శివ, ముంతు, మోయిజ్, లు మమ్మల్ని పిలిచి మాతో సమావేశమై మం డల సమస్యలను,మాతో చర్చించ కుండా అధికారులు ద్వారా తెలు సుకున్నప్పుడు మమ్మల్ని ఎందు కు పిలిచారని సందర్శించడానికి వచ్చిన మిలిటరీ ఇంజనీర్ సర్వీస్ మెస్ అధికారులతో వాగ్వివాదం చేశారు. అనంతరం వచ్చిన సంద ర్శన బృందం ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ సమయం యొక్క లేకపోవడంతో, సమయ సందర్భా న్ని బట్టి మండల అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, నెక్స్ట్ టైం వచ్చినప్పుడు మీ సమస్యల పై దృష్టి సారించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అధికా రులు చెప్పిన వివిధ సమస్యలను రాసుకొని నివేదికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మహేష్ పంచాయతీ సెక్రెటరీ తిరుపతి, సీసీలు అన్ని శాఖల అధికారులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల కార్పోరేషన్ 58వ డివిజన్ మార్కెట్ రోడ్ లో బీజేపీ ప్రచారం

**మంచిర్యాల, 28, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల కార్పోరేషన్ 58వ డివిజన్ మార్కెట్ రోడ్ లో బొట్ల సత్యనారాయణ– అనిత ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు . బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ లు మంచిర్యాల పట్టణంలో ఎలాంటి అభివృద్ధి చేసింది లేదని, అభివృద్ధి కేవలం బీజేపీ తో సాధ్యం కాబట్టి ప్రజలందరూ బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని రఘునాథ్ కోరారు.

# అంగన్వాడీ భవనం భూమి పూజ! అక్షరాల ఒడి కలయిక:అన్నిగా



**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సడక్ గూడ గ్రామంలో పీఎం జన్మాన్ పథకం ద్వారా పన్నెండు లక్షల నిధులతో మంజూరైన అంగన్వాడీ స్కూల్ భవన నిర్మాణానికి సర్పంచ్ దుర్వ జైనుబాయి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అన్నిగా మాట్లాడుతూ.. గ్రామంలో అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేయడం అభివృద్ధికి హర్షణీయం అన్నారు. గ్రామంలో చిన్నారులకు సులభతరమైన అక్షరాల ఒడి కలయిక అంటూ ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ ఆత్రం ముత్తు, మాజీ సర్పంచ్ సిడాం అన్నిగా, మాజీ ఉప సర్పంచ్ దుర్వ లక్ష్మణ్, గ్రామ పటేల్ ఆత్రం గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తి మార్గంలో మనుషుల్లోని చెడు అనుగుణాలు దూరమవుతాయి

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** దేవునిపై ప్రేమ, భక్తి ఉండాలని గ్రామానికి చెందిన యువకులు ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక జ్ఞానోదయం పొందే సులభమైన మార్గం, దైవ సాక్షాత్కారాన్ని, హృదయ పరివర్తనను లక్ష్యంగా చేసుకుని, భక్తి మార్గంలో ప్రపంచాన్ని నడిపించాలని అప్పుడే మనసు నిర్మలంగా ఉంటుందని తెలిపారు.భక్తి మార్గంలో మనుషుల్లోని చెడు అనుగుణాలు దూరమవుతాయన్నారు. భక్తి మార్గంలో, దేవుళ్లను పూజించడంలోనే అసలైన గెలుపుకు నమ్మకం పట్టుదల వస్తుందని అన్నారు. భక్తి మార్గాన్ని పాటించిన వారు అమ్మానాన్న విలువ తెలుస్తూ ఉంటుందని భావించారు.దైవా మూర్తులను పూజించడంలోనే ఎదుటివారిపై ప్రేమ భావం పెరిగి ద్వేషం దూరమై స్వార్థం చేకూరదని పేర్కొన్నారు. కరీంనగర్ రామడుగు మండల కేంద్రం కళాకారులు దేవుళ్ళ శిల్పాల విగ్రహాలను వాంకిడి మండలం సరండి గ్రామంలో నూతనంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామ మందిరంలో ప్రతిష్ఠించెందుకు దేవుళ్ళ శిల్పాల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పూజించి కొనుగోలు చేసి తెచ్చినట్లు తెలిపారు. స్థిరప్రతిష్ఠకు సిద్ధంగా ఉన్న మూర్తులను దర్శించి విగ్రహాలను తెచ్చామన్నారు.కొన్ని రకరకాల శిల్పాలు రామడుగు కళాకారుల ప్రతిభకు తార్కాణంగా దర్శన మిస్తాయని, అబ్బురపరిచే విధందా విగ్రహాలు భక్తిని మదిలో అలుముకునే విగ్రహాలు లభిస్తాయని పేర్కొన్నారు. నూతన మందిరరాల్లో ప్రతిష్ఠించి,పుజించేందుకు రామడుగులో దేవుళ్ల మూర్తులు ఉంటాయని చెప్పుకొచ్చారు.





# అధిష్ఠానం నిర్ణయం వచ్చే వరకు నామినేషన్లు వద్దు

**పార్టీ ఆదేశాలు పాటించాలి: జిల్లా కాంగ్రెస్**

**మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీ క్రమశిక్షణపై హెచ్చరిక**

**ఆదేశాల ఉల్లంఘనపై కఠిన చర్యల సంకేతం**

**నామినేషన్లపై కాంగ్రెస్ పార్టీ కీలక సూచన**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 28 ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కీలక సూచనలు జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకొని అధికారికంగా ప్రకటించే వరకు ఎవరూ స్వయంగా నామినేషన్లు దాఖలు చేయరాదని స్పష్టం చేసింది. పార్టీ క్రమశిక్షణను తప్పనిసరిగా పాటిస్తూ, అధిష్ఠానం ఆదేశాల కోసం నాయకులు, కార్యకర్తలు వేచి ఉండాలని సూచించింది. అధిష్ఠానం అనుమతి లేకుండా స్వతంత్రంగా నామినేషన్లు దాఖలు చేయడం పార్టీ ఆదేశాలకు విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

# ప్రజా సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ప్రజలు సంక్షేమానికి దూరమవుతు న్నారని బి ఆర్ఎస్ పార్టీ అం టేనే ప్రజానీకానికి భరోసా అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ముఖ్య నాయకులతో రౌం డ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పా టు చేసి ప్రసంగించారు. ము న్సిపల్ ఎన్నికల్లో నాయకులు తీసుకోవాల్సిన పని విధానాల పై దిశా నిర్దేశం చేశారు. జోగు రామన్న మాట్లాడుతూ ప్రభు త్వ నిర్లక్ష్యంతో ప్రజలు సంక్షే మానికి దూరమవుతున్నార న్నారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వంలో పార్టీలకు అతీతంగా దశలవారీగా వార్డులలో సమ స్యల పరిష్కారానికి కృషి చే యడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ వార్డు లలో అభివృద్ధిని విస్మరిస్తు న్నారన్నారు. గత ప్రభుత్వ మం జూరు చేసిన నిధులతో అభి వృద్ధి పనులు చేపట్టడంలో వి ఫలమైతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పై గడపగడపకు నిలదీస్తూ ప్ర జలకు భరోసా కల్పించాలన్నారు. గత బిఆర్ఎస్



ప్రభుత్వం లోని పథకాలను కాంగ్రెస్ ప్రభు త్వం అందించకపోవడం తో ప్రజలు ప్రజా సంక్షేమానికి దూరం అవుతున్నారని, కాం గ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమిలే దన్నారు. ఇలాంటి సమయం లోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థా నిక ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాసం న ర్సింగ్ రావు, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బాని, లింగారెడ్డి, దాసరి రమేష్, అడపతిరు పతి, జోహార్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీడా సాంస్కృతిక వేడుకలు ప్రారంభం

**బోథ్, జనవరి 28 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ



ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములకంటే భాగస్వామ్యమే ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో సన్మానించారు. అలాగే క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిధులు లేకున్నా పనులు సాగుతున్న వేళ

### గ్రామంలో చక చక పనులు సాగుతున్న వీధిలైట్ల ఏర్పాటు

**లోకేశ్వరం జనవరి 28( ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు పనుల వేటపై దృష్టి పెట్టారు నిధులు లేకున్నా పనులు సైతం ఆపకుండా గ్రామాల్లో అంతర్గత డ్రైనేజీలు వీధిలైట్లు ఏర్పాటులో నిమగ్నమయ్యారు ఆ సర్పంచ్ వివరాల్లోకి వెళితే లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వీధిలైట్లు ఏర్పాటుతో పాటు డ్రైనేజీ పాఠశాల ఆవరణలో గ్రావెల్ పనులను సైతం చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసి అభివృద్ధిని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచులు పేర్కొన్నారు





# అభ్యర్థి మాత్రమే అఫిడవిట్ నో డ్యూ పత్రాలు జత చేయాలి

**ఖానాపూర్ జనవరి 28( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు మాత్రమే అఫిడవిట్ నోడ్యూ పత్రాలను జతచేయాలని ప్రతిపాదకులకు ఓటర్ లిస్టులో పేరు నమోదయి ఉంటే సరిపోతుందని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు బుధవారం సాయంత్రం ఖానాపూర్ మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రంతో పాటు హెల్ప్ డెస్క్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు అభ్యర్థుల నామినేషన్ వివరాలు ప్రతిపాదకుల వివరాలతో పాటు ఓటర్ వరస సంఖ్య తూచా తప్పకుండా నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు నామినేషన్ పొందిన పత్రాల సంఖ్యను వార్డుల వారిగా నమోదు చేసి ఉంచాలన్నారు అనుభవం కలిగిన అధికారులు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీడీవో రమాకాంత్ మండల తాసిల్దార్ సుజాత రెడ్డిలు సమర్థవంతంగా కేంద్రాల్లో నిర్వహించ గలుగుతారని నమ్మకం తమకుందని ఇదే దరిమిల ఖానాపూర్ పట్టణ ప్రజలు ఎన్నికలు జరిగేంతవరకు సహాయ సహకారాలు అందించి శాంతియుత ఓటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక సీఐ అజయ్ కుమార్ పటిష్ట చర్యలు తీసుకొని ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా నామినేషన్ నుండి విత్ డ్రా లు వరకు పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలని తెలిపారు గతంలో ఖానాపూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగిన విధంగానే ఎన్నికలు జరుగుతాయని నమ్మకం తనకు ఉందని అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ విశ్వాసం వ్యక్తం చేశారు

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట ఏర్పాటు

**నిర్మల్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా నిర్మల్ మున్సిపల్ కార్యాలయం నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన బందోబస్తును జిల్లా ఎస్పీ



డా.జి.జానకి షర్మిల పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియ జేశారు.సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్లు నైలు, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐ గణేష్, ఇంకా పోలీసు సిబ్బంది తదితర సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28, )ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో బుధవారం స్థానిక టిటిడిసి (టిటిడిసి) కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సహాయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా క లెక్టర్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ల ప్ర క్రియ సజావుగా సాగేలా అవసరమైన సిబ్బందిని అందుబా టులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు, అ వసరమైన పత్రాల సమర్పణపై అభ్యర్థులకు స్పష్టమైన అవగా హన కల్పించేందుకు సహాయ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు



తీసుకుం టామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బం దోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులకు సూచించా రు.ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారు లు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు



నిర్మల్, జనవరి 28 (ప్రజా జ్యోతి ): జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందించారు. అనంతరం ఇరువురు సమావేశమై, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు.

# ఏ ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో ముత్నూర్ లో ఉచిత వైద్య శిబిరం

అదిలాబాద్ టౌన్, జనవరి 28 ( ప్రజాజ్యోతి ): అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామంలో ఏ ఆర్ కె హాస్పిటల్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలకు బీపీ షుగర్ టెస్టులు ఉచితంగా చేశారు. సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో సుమారు 200 మంది శిబిరంలో పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఏ ఆర్ కె హాస్పిటల్ వారికి సహకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రజిత్ కుమార్ ఎంబిబిఎస్ ( జనరల్ లాప్రోస్కోపీ లెజర్) సర్జన్ ) , డాక్టర్ అశ్విని రాథోడ్ ( జనరల్ మెడిసిన్ ) మరియు వైద్య సిబ్బంది





పాల్గొన్నారు. డాక్టర్.రజిత్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ఇంతటి స్పందన రావడం సంతోషకరమని, ప్రతి ఒక్క యువతీ యువకులు ,వృద్ధులు బిపి షుగర్ టెస్టులు తప్పక చేసుకోవాలని అన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ 20వ వార్షికోత్సవానికి

**చండి ఉపాసకులు పాలెం మనోహర్ శర్మ కు ఆహ్వానం**

ఖానాపూర్ జనవరి 28( ప్రజా జ్యోతి ): నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ 20వ వార్షికోత్సవంలో భాగంగా హైదరాబాద్ కు చెందిన చండి ఉపాసకులు పాలెం మనోహర శర్మ శుభ ముహూర్తాలను పత్రిక రూపంగా బుధవారం రాయించారు ఈ కార్యక్రమంలో ఆలయ పునర్ నిర్మాణ దాత మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న ఆలయ కమిటీ అధ్యక్షులు చింతపండు రవికుమార్ లు కలిసి మూడు రోజులపాటు జరిగే ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు 20 సంవత్సరాల క్రితం పునర్ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించినచండి ఉపసకులు



పాలెం మనోహర్ శర్మ ఫిబ్రవరి 7, 8,9 తేదీల్లో జరిగే ఉత్సవాలకు రానున్నట్లు సుముఖతను వ్యక్తం చేసినట్లు తెలిపారు



# ముఖ్గి మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీకి ఆహ్వానం

నిర్మల్, జనవరి 28 (ప్రజాజ్యోతి) : నిర్మల్ మండలం ముఖ్గి గ్రామంలో ఫిబ్రవరి 1, 2 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను ఆలయ అధ్యక్షులు మల్లేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని, జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఇందుకు గాను జిల్లా ఎస్పీ, జాతరకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో తొలిరోజు 3 నామినేషన్లు



ఖానాపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి ) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులగాను బుధవారం తొలిరోజు3 వార్డులకు నామినేషన్లు ఒక్కొక్కటి దాఖలయ్యాయి అని రిటర్నింగ్ అధికారులు తెలిపారు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో 7వార్డుకు బండారి కిషోర్ నామినేషన్ దాఖలు కాగా 9 వార్డు నుంచి బిజెపి తరపున అంకం మౌనిక మహేందర్ కాగా 11 వార్డ్ నుంచి మాజీ మున్సిపల్ చేర్మెన్ చిన్నం సత్యనారాయణ (రాజురా సత్యం) కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు వేసినట్లు అభ్యర్థులు తెలిపారు

# ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

**సమావేశాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి**

నిర్మల్, జనవరి 28 (ప్రజాజ్యోతి): నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి లో, ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ ఫిబ్రవరిలో మూడో తరగతికి జరగనున్న ఎఫ్ఎల్ఎస్ పరీక్ష కొరకు పిల్లలను సంసిద్ధులను చేయాలని, పిల్లలందరూ తొలిమెట్టు అంత్యపరీక్ష వరకు అన్ని సామర్థ్యాలు సాధించేటట్లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి నరసయ్య, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ, స్వప్న ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా విశ్రాంతి గది



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28,( ప్రజా జ్యోతి):** జిల్లాలో మహిళల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. బుధవారం తలమడుగు పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర పనుల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా,వేద మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేకంగా మహిళా ఎస్సై డి. రాధిక చే రిబ్బన్ కట్ చేపించి నూతన గదిని ప్రారంభించారు. మహిళల భద్రత కై జిల్లాలో నూతనంగా మహిళ పోలీసు సిబ్బందిచే పెట్రోలింగ్ కార్యక్రమాలను త్వరలో ప్రారంభించనున్నట్లు, మహిళల రక్షణకై షీ టీం 24గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్క ప్రారంభించి చిన్నారులకు మరింత దగ్గర అయిందని, ఆపరేషన్ జ్వాల కరాటే లో శిక్షణ అందించడం జరిగిందని, మహిళల పట్ల జరుగు నేరాలపై పాఠశాలలు, కళాశాలలు గ్రామ, గ్రామాల మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తలమడుగు పోలీస్ స్టేషన్ ను పరిశీలించి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చేయాలని, ఎలాంటి పెండెన్సీ లేకుండా బాధితుల సమస్యల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కరించాలని తెలిపారు.







## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**బోథ్, జనవరి 28 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం బోథ్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గెలిచిన విజేతలకు బహుమతులను ఎస్సై వి. పురుషోత్తం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల భవితకు బాటశాల అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రత గూర్చి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మత్తు మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. సంకల్పతో చదివితే విజయాలు సాధ్యమని చెప్పారు. క్రమశిక్షణతో మెలుగుతూ ఉత్తమ పౌరులుగా సమాజంలో ఉండాలని, అలాగే విద్యతో ఉన్నత శిఖరాలను భవిష్యత్తులో అధిరోహించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనురాధ, కానిస్టేబుల్, రంజిత్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకులో రైతు జేబులోంచి డబ్బు చోరీ

**బాసర జనవరి 28 (ప్రజా జ్యోతి):** బాసర మండలంలోని దొడాపూర్ గ్రామానికి చెందిన దత్తు రామ్ అనే రైతు తన చేనులో పనిచేస్తున్న కూలీలకు కూలీ డబ్బులు చెల్లించేందుకు నగదు తీసుకునేందుకు బుధవారం బాసర ఎస్బీఐ బ్యాంకుకు వచ్చాడు. ముందుగా తన ఖాతా నుంచి 5.0,000నగదు ఉపసంహరించుకున్నాడు. డబ్బులు సరిపోకపోవడంతో మళ్లీ తన ఖాతా నుంచి రూ.30,000 తీసుకునేందుకు బ్యాంకులో వరుసలోం నిలిచాడు. ఈ సమయంలో వెనుక నుంచి బుర్కా ధరించిన ఓ గుర్తు తెలియని మహిళ రైతు జేబులో ఉన్న నగదును చాకచక్యంగా తీసుకుని అక్కడి నుంచి పరారైంది. కొద్దిసేపటి తర్వాత జేబులో డబ్బులు లేవని గుర్తించిన రైతు బ్యాంకు సిబ్బందికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న బాసర ఎస్సై నవనీత్ రెడ్డి వెంటనే ఎస్బీఐ బ్యాంకుకు చేరుకుని సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలించారు. బాధిత రైతు దత్తు రామ్ ను మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ చోరీ ఘటన మొత్తం బ్యాంకులో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలిని గుర్తించి త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.





## కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి బలరాం జాదవ్

### రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి

**నేరడిగొండ జనవరి 28 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలం వడూర్ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో వడూర్,తేజాపూర్ మరియు నేరేడిగొండ చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు లింగన్న సహకారంతో ఏర్పాటుచేసిన మోటివేషనల్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ . బలరాం మాట్లాడుతూ,పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులు రాబోయే బోర్డ్ పరీక్షలలో ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించే విద్యార్థులకు కచ్చితంగా తన వంతు సహాయ సహకారాలు మరియు ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమా రెడ్డి , స్పీకర్స్ గుడిసెల రమణ గౌడ్ , అల్లం సాయి గారు, నరేష్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడ్యాల్ లో కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ



**లక్ష్మణ చాంద, జనవరి 28 (ప్రజా జ్యోతి) :** మండలంలోని వడ్యాల్ గ్రామంలో నాయక్ పోడ్ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని బుధవారం రోజున గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, తో పాటు వడ్యాల్ గ్రామానికి చెందిన హైదరాబాద్ లో నివాసం ఉంటున్న నల్ల వినయ్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. వారు పోరాట యోధుడి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామీణ క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయాలి

**లక్ష్మణ చాంద, జనవరి 28 (ప్రజా జ్యోతి):** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, వారి లో ఉన్న ప్రతిభను వెలికితీయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని లక్ష్మణ చాంద ఎంపిడివో రాధా రాథోడ్ అన్నారు.మండలంలోని వడ్యాల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలను బుధవారం రోజున గ్రామ సర్పంచ్ తో పాటు ఎం,ఈ వో అశోక్ వర్మ తో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందులో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గం స్థాయిలో పోటీలకు అర్హులన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందు కెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంత్యు రెడ్డి, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్, ఉపసర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీపీ నరేష్ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 27 ,( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రాష్ట్రంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదలైనందున, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం నిర్మల్, భైంసా, ఖానాపూర్ మూడు మున్సిపాలిటీలలో, 244 పోలింగ్ కేంద్రాల్లో, 80 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్వోలు, ఏఆర్వోలు, ఇతర అధికారుల విధులకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 30వ తేదీ, సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని వివరించారు. రేపటి నుంచే వార్డుల వారిగా ఎలక్టోరోల్స్ ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈనెల 31వ తేదీన నామినేషన్ల పరిశీలన పూర్తి చేయడంతో పాటు, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తామని అన్నారు. ఫిబ్రవరి 11 వ తేదీన ఎన్నికలు నిర్వహించి, 13 వ తేదీన ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ మొదలుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని అన్నారు. లైసెన్సు గల ఆయుధాలు కలిగిన వ్యక్తులు, వెంటనే తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించాలని వివరించారు. సరియైన పత్రాలు లేనిదే అనుమతికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేధమని అన్నారు. అక్రమ మద్యం, నగదుపై నియంత్రణ ఉంచుతామని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భరి తెగిస్తున్న ఇసుక వ్యాపారులు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 28, (ప్రజా జ్యోతి):**ఇసుక వ్యాపారులు బరితెగిస్తు న్నారు. ఎంతటికైనా తెగించి వ్యాపారం యధావిధిగా కొన సాగిస్తున్నారు. నేరుగా అటవీ టైగర్ జోన్ రేంజ్ ప్రాంతం నుం చి జోరుగా ఇసుకను తరలిస్తు న్నారు.ఇందిరమ్మ ముసుగులో ఈ అక్రమ దందాకు పాల్పడు తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేర ట అటవీ ప్రాంతం నుండి తీసు కొని వచ్చి ఈ ప్రాంతంలో అధి క ధరలకు విక్రయిస్తున్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ ఇసుక రవాణాపై అటవీశాఖ అధికారులు నిద్రపోతున్నారు. ఇక పోలీసులు అప్రమత్తమ య్యారు. ఇసుక వ్యాపారులపై కొరడా ఝళిపిస్తున్నారు. ఇసుక వ్యాపారులు బరితెగించి చివరి కి అధికారుల సంతకాలను సై తం ఫోర్జరీ చేసి అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తు అ ధికారుల ను తప్పుదోవ పట్టి స్తున్నారు. పోలీసులు రంగం లోకి దిగి ఇసుక ట్రాక్టర్లను తని ఖీలు చేయగా నేరుగా ఓ తహ సిల్దార్ సంతకం ఫోర్జరీ చేసిన అనుమతి పత్రాలు బయట ప డ్డాయి. ఇందిరమ్మ ఇళ్లకు ఇసు క ప్రభుత్వం అతి తక్కువ ధర కు సరఫరా చేస్తోంది. దీనిని ఆ సరాగా చేసుకుని ఇసుక వ్యా పారులు టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుండి వాగులు, వంక ల నుండి ఇసుకను తోడుకొని ఈ ప్రాంతంలో ఇందిరమ్మ అ నుమతుల పేరట పత్రాలు చూ పిస్తూ పెద్ద ఎత్తున విక్రయిస్తు న్నారు. ఇసుక అక్రమంగా తర లిపోకుండా అధికారులు కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నా రు. అయినప్పటికీ ఇసుక వ్యా పారులు బరితెగించి అక్రమ వ్యాపారాన్ని యధావిధిగా కొ నసాగిస్తున్నారు. ఇసుక ప్రాం తాలు ఈ ప్రాంతంలో లేకపోవ దం వల్ల ఇచ్చోడ మండలం భావోజి పేట్ గ్రామ సమీపంలో ఉన్న వాగు నుంచి ఇసుకను తీ సుకోవడానికి ఒక పాయింట్ గా గుర్తించి జిల్లా కలెక్టర్ నుండి అనుమితి ఉత్తర్వులు పొందా రు. ఈ ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు ఆ ఇసుక పాయింట్ నుంచి ఇ సుకను తోడుకోకుండా ఇతర అటవీ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో తరలించడం వల్ల గత నెల రోజుల క్రితం అటవీ ఆ శాఖ అధికారులు అడ్డుకొని ఉన్నతాధికారులకు ఫిర్యాదు లు చేశారు. కొన్ని రోజులు ఇ సుక రవాణా నిలిపి వేశారు. గుర్తించిన పాయింట్ నుండి వ్యాపారులు అక్కడి నుండి ఇసుకను తీసుకు పోకుండా అటవీ ప్రాంతంలో ఉన్న వాగు లు, వంకల నుండి తోడు కొని ఇసుకను బయట మార్కెట్లో అ ధిక రేట్లకు విక్రయిస్తున్నారు. తనిఖీలకు వచ్చిన అటవీ శాఖ అధికారులకు, ఉద్యోగులకు అ నుమతి పత్రాలను చూపిస్తూ భూకాయిస్తూ తరుచూ తప్పిం చుకుంటున్నారు. అయితే గత 27 న (మంగళవారం) సిరికొం డ మండలంలోని కొండాపూర్ రోడ్డు వద్ద సిరికొండ ఎస్ ఐ పూ జా తన సిబ్బందితో వాహనా లు తనిఖీ చేస్తుండగా ఇసుక ను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల ను ఆపి తనిఖీ చేశారు. దీనికి వ్యాపారులు సిరికొండ తహసి ల్దార్ ఇసుక తరలించ డానికి అనుమతి ఇచ్చిన పత్రాలు చూపెట్టారు. ఇవి అనుమానం వచ్చి ఆ పత్రాలను సం బంది త తహసిల్దార్ తుకారాం కి వా ట్సప్ ద్వారా పంపించారు. ఆ పత్రం నేను జారీ చేయలేదు అ ని తహసిల్దార్ తెల్పి చెప్పారు. దీంతో అవి బోగస్ అని తేలిం ది. తహసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి తప్పుతోవ పట్టించి నట్లు తేలింది. దీంతో గుగ్గిళ్ళ దీపా బాయి ఎ/శీ హనుమంతు తీ/శీ కొండాపూర్, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి ట్రాక్టర్ ద్వారా రెం డు ట్రిప్పుల ఇసుకను వాయి పేట్ అటవీ ప్రాంతంలో నుండి కొండాపూర్ కు తీసుకో వెళ్ల డా నికి ట్రాక్టర్ నెంబర్ ం+01ూా 3 812 మాత్రమే అనుమతి ఇ వ్వడమైనదని,TS01UA 935 9, TS01UA 7063 ట్రాక్టర్ల య జమానులు తాను ఇచ్చిన అ నుమతి పత్రాలను ఫోర్జరీ చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తు న్నారని ఫిర్యాదు ఇవ్వగా సిరి కొండ గ్రామానికి చెందిన ఇద్దరు ట్రాక్టర్ యజమానులపై ఎస్ ఐ సిరికొండ కేసు నమోదు చేశా రు. ఇచ్చోడ సిఐ దర్యాప్తు చేప ట్టి బుదవారం వారి వద్ద నుండి ఫోర్జరీ చేసిన పత్రాలను , ట్రాక్ట ర్లను స్వాధీనం చేసుకొని నింది తులై సిద్ధవేణి అభిలాష్(అభి), మొహమ్మద్ రిహాన్ లను అరే స్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు పోలీసులు తెలిపారు.



# నేడే మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలు

**సారంగాపూర్, జనవరి 28,ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన 2వ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఉదయం 8 గంటల నుండి తెలంగాణ క్రీడ ప్రాంగణంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, క్రీడాకారులు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ లక్ష్మీకాంతరావు అన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జనవరి 28 (ప్రజా జ్యోతి ):** జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో, ఏఆర్వో ల నియామకం పూర్తయిందని అన్నారు. వివిధ దశల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి సరిపడినన్ని బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకున్నామని అన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని చెప్పారు. సరైన అనుమతి పత్రాలు లేనిదే పరిమితికి మించి నగదు వెంట తీసుకెళ్లడం నిషేధమని, దీనికి అనుగుణంగా ఆయా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని, ఎన్నికల నిర్వహణ, ఫలితాల వెల్లడి తో సహా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈఓ శంకర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజాఉద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

